


PRGI NO:TGTEL/26/A6501

# జ్యోతి ప్రభంజనం

తెలుగు దిన పత్రిక

సంపుటి :01 సంచిక:29 ఎడిటర్: రాపోలు లింగస్వామి 29 -09 -2026 మంగళవారం

Printed/:Rangareddy , Published By: Hyderabad , Nalgonda, Rangareddy, Mahaboobabad, Medak,worangal,Nizamabad, Adilabad,Karimnagar,Kammam, పేజీలు:4 వెల: 2-00

## ఓటర్ల జాబితా అక్రమాలపై కాంగ్రెస్ మహా ధర్నా

**సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను తొలగించి, అరెస్ట్ చేయాలని డిమాండ్**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీతో ఒక్కటరుకు నివేదిక ఇచ్చి నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులుఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఏకపక్ష నిర్ణయాలు, అక్రమ మార్పులకు పాల్పడ్డారంటూ కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌పై కాంగ్రెస్ పార్టీ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఆయనను తక్షణమే పదవి నుంచి తొలగించి, అరెస్ట్ చేయాలని డిమాం





డ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య .ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి.నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్,ఎమ్మెల్యే మం దుల సామేల్ ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు , జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాది సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల లక్ష్మీ నా రా య ణ రెం డ్డి పాల్గొన్నారు. అంతకుముందు కొత్త బస్ స్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని కేంద్ర ఎన్నికల సంఘం తీరుకు వ్యతిరే కంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట బైఠాయించి మహా ధర్నా నిర్వ హించారు. ఓటర్ల జాబితా సవ రణ ప్రక్రియపై సమగ్ర వివరణ ఇవ్వాలని, పారదర్శకతను పాటించాలని, తమ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.అనంతరం కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కి వినతిపత్రాన్ని అందజేశారు.

# అసెంబ్లీకి వెళ్లిన దానికంటే జైలుకే ఎక్కువసార్లు వెళ్లా

న్యూఢిల్లీ: తెలంగాణ అసెంబ్లీకి వెళ్లిన దాని కంటే తాను ఎక్కువగా జైలుకే వెళ్లానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తనను అనేకసార్లు జైలుకు పంపారని పేర్కొన్నారు.2014 తర్వాత తెలంగాణలో కేసీఆర్ వర్సెస్ రేవంత్‌గా మారిందని ఆయన చెప్పారు. ఢిల్లీలో నిర్వహించిన 'ది కాన్‌క్లేవ్ 2026' కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా 'ఇండియాస్ నెక్ట్స్ చాప్టర్' అంశంపై మాట్లాడిన ఆయన.. తెలంగాణ రాజకీయాలు, విద్య, కేంద్ర-రాష్ట్ర సంబంధాలు,డీలిమిటేషన్, ఎన్నికల ప్రక్రియల గురించి చర్చించారు. అలాగే తాను కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంపైనా పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

**విద్య వల్లే అంబేడ్కర్ రాజ్యాంగం రచించారు..**

ఈ సందర్భంగా సీఎంరేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ప్రారంభంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విద్యకు ప్రాధాన్యం ఇచ్చారు.విద్యార్థులకు ప్రస్తుతంనాణ్యమైన విద్య, పోషకాహారం అందించాల్సిన అవసరం ఉంది.చదువు వల్లే అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రచించే స్థాయికి చేరుకున్నారు. చదువుకోవడం వల్లే మన్మోహన్ సింగ్ ప్రధాని స్థాయికి, అబ్దుల్ కలాం రాష్ట్రపతి స్థాయికి ఎదిగారు. తెలంగాణలో నాణ్యమైన విద్యను అందించడమే మా మొదటి ప్రాధాన్యం. అందుకే ప్రైవేటుకు ధీటుగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నాం. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యకు, ఆ తర్వాత స్కిల్స్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాం. అందుకే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం.

**తెలంగాణలో బీజేపీకి ప్రాధాన్యం లేదు**

తెలంగాణలో విద్యార్థి సంఘాల ప్రభావం తక్కువ. రాష్ట్రంలో లెఫ్ట్, రైట్ విద్యార్థి సంఘాలు మాత్రమే ఉన్నాయి. ఎన్ఎస్‌యూఐ ప్రభావం పెద్దగా లేదు. ఉత్తరాది,దక్షిణాదిలో రాజకీయాలశైలి భిన్నం. ఏబీవీపీలో గెలిచిన విద్యార్థి నేతలు ఆ తర్వాత.కాంగ్రెస్‌లో ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తున్నారు.యూనివర్సిటీ రాజకీయాలు వేరు.గ్రామ రాజకీయాలు వేరు. తెలంగాణలో బీజేపీకి పెద్దగా ప్రాధాన్యం లేదు. విద్యార్థి రాజకీయాల్లో ఏబీవీపీ



ప్రభావం ఉంటే.. రాజకీయాల్లో కాంగ్రెస్ ప్రభావం ఉంటుంది.

**అందుకే కాంగ్రెస్‌లో చేరా..**

2006లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి జడ్పీటీసీగా గెలిచా. 2007లో స్వతంత్ర ఎమ్మెల్సీగా గెలిచా. రెండు ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించా. అప్పట్లో తెలంగాణలో కాంగ్రెస్, టీడీపీ రెండు పార్టీలే ఉండేవి. ప్రభుత్వంపై పోరాడాలంటే ప్రతిపక్షమే మేలని టీడీపీలో చేరా. టీడీపీ నుంచి 2009, 2014లో ఎమ్మెల్యేగా గెలిచా. 2017లో కాంగ్రెస్‌లో చేరా. 2019లో ఎంపీగా పోటీ చేసి విజయం సాధించా. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో టీడీపీ ప్రాధాన్యం తగ్గింది. ఏపీలో టీడీపీ నాయకత్వం ఉండటంతో తెలంగాణలో పార్టీ బలహీనపడింది. ప్రజల సూచనతో కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నా. రాహుల్ గాంధీని తొలిసారి కలిసినప్పుడు 15 నిమిషాలు మాట్లాడా. ఆ రోజే రాహుల్ గాంధీని నాయకుడిగా నిర్ణయించుకున్నా. ఆయనకు వ్యక్తిగత ఎజెండాలు లేవు.. దేశమే ముఖ్యం.

**ఎక్కడ ఉన్నా దేశం, రాష్ట్రం కోసమే..**

2014 తర్వాత తెలంగాణలో పోటీ కేసీఆర్ వర్సెస్ రేవంత్‌గా మారింది. కేసీఆర్ నన్ను అనేకసార్లు జైలుకు పంపారు. అసెంబ్లీకి వెళ్లిన దానికంటే జైలుకే ఎక్కువసార్లు వెళ్లా. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం, కేంద్రం, ఏపీలో ఎన్డీఏతో పోరాడాల్సిన పరిస్థితి. రాహుల్ గాంధీ, దిగ్విజయ్ సింగ్, జైరాం రమేశ్ తన శ్రేయోభిలాషులు. విద్యార్థి సంఘం, టీడీపీ, కాంగ్రెస్ నేను ఎక్కడ ఉన్నా దేశం, రాష్ట్రం కోసం పనిచేయాలనే లక్ష్యంతోనే రాజకీయాల్లో కొనసాగుతున్నా' అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ఖైరతాబాద్ ఉప ఎన్నికలో దిమ్మ తిరిగే రిజల్ట్స్ వస్తాయి

ఖైరతాబాద్ ఉపఎన్నికపై దా




నం నాగేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సర్ ప్రభావం ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉండదని స్పష్టం చేశారు.హైదరాబాద్ నెక్లెస్ రోడ్డు లోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద మీడియాతో దానం నాగేందర్ మాట్లాడారు.ఉప ఎన్నికలో దిమ్మ తిరిగే రిజల్ట్స్ వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఎవడుకొడితే మైండ్ బ్లాక్ అవుతుందో.అలా రిజల్ట్స్ ఉంటాయనికుండబద్దలు కొట్టారు.

**బీజేపీ ఓటు చోరీకి పాల్పడుతోంది..**

బీజేపీ సీఈసీని అడ్డంపెట్టుకొని ఓటు చోరీకి పాల్పడుతోందని దానం నాగేందర్ ఆరోపించారు.పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఓటు చోరీతోనే గెలిచారని ఆరోపణలు చేశారు. ఓటు చోరీకి పాల్పడకపోతే కిషన్‌రెడ్డి అసలు గెలిచేవారే కాదని చెప్పుకొచ్చారు.ఇప్పటికైనా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.లేదంటే సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోనైనా జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని దానం నాగేందర్ కోరారు.

## తెలంగాణ లోకల్ రిజర్వేషన్‌పై సుప్రీంకోర్టు స్పష్టత

న్యూఢిల్లీ, : తెలంగాణలో లోకల్ రిజర్వేషన్‌కు సంబంధించి




సుప్రీంకోర్టు మరోసారి స్పష్టతనిచ్చింది. తెలంగాణ లోకల్ రిజర్వేషన్‌కు నాలుగేళ్ల రూల్ తప్పనిసరి అని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారమే స్థానిక రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే అని పేర్కొంది. గతంలో జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఇచ్చిన తీర్పును ఈరోజు సుప్రీంకోర్టు పునరుద్ఘాటించింది. తెలంగాణ లోకల్ రిజర్వేషన్‌కు నాలుగేళ్ల విద్యాభ్యాసం తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ అంకిత వేసిన పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది.ఈ నిబంధన ఏకపక్షంగా ఉందన్న వాదనను జస్టిస్ పీఎస్ నరసింహ ధర్మాసనం కొట్టివేసింది. ఎంబీబీఎస్ అర్హత పరీక్షకు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో విద్యాభ్యాసం చేసిన విద్యార్థులకే స్థానిక రిజర్వేషన్ వర్తిస్తుందని స్పష్టం చేసింది.

## తెలంగాణపై ఎల్‌నినో దెబ్బ.. భగ్గున మండుతున్న ఎండలు..!

ఎల్‌నినో ప్రభావంతో



తెలంగాణలో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోద వుతున్నా యి. ఉదయం ఎనిమిది గంటలు కాకముందే భానుడు భగ్గుమంటున్నాడు. పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలు అధికంగా నమోదవు తున్నాయి. ఫలితంగా రాష్ట్ర ప్రజలు అకాల వేడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిజామాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో గరిష్ఠంగా 35 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇది సాధారణం కంటే 4 డిగ్రీలు అధికం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 34 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డు కాగా.. హైదరాబాద్‌లో సాధారణ ఉష్ణోగ్రత 31.8 డిగ్రీలకు బదులుగా ప్రస్తుతం 34 డిగ్రీలుగా నమోదవుతున్నది. ఎల్ నినో ప్రభావంవల్లే వాతావరణంలో ఈ మార్పులు చోటుచేసు కుంటున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. రానున్న రెండు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరో 2 డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉందని వారు హెచ్చరి స్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అంటున్నారు.

# సంపాదకీయం

## అద్భుత సామాజిక ప్రపంచం కొండమల్లు

పల్నాటి సీమ అనగానే తెలుగు పాఠకుడి స్మృతిపథంలో బ్రహ్మ నాయుడు, నాగమ్మ, బాలచంద్రుడు, కన్నమదాసు, మాంచాల వంటి పేర్లే మెదులుతాయి. కారంపూడి యుద్ధం, రక్తపాతం, వీరత్వం, ఎత్తు పైఎత్తుల చుట్టూ తిరిగే వీరగాథగానే పల్నాటి చరిత్రను ఇన్నాళ్లూ చదువుకున్నాం.విశ్వం అనువదించిన 'కాదంబరి' చదివినప్పుడు కలిగిన ఉద్వేగం,బండి నారాయణస్వామి 'కడపటి యుద్ధం' అందించిన గాఢమైన పఠనానుభూతి 'కొండమల్లు'చదువుతున్నంతసేపూ వెంటాడాయి.అయితే వెంకటేశ్వర్లుది ఎవరి దారీ కాదు. పూర్తిగా తనదైన శైలి. పల్నా టి చరిత్రలో వెలుగు జిలుగుల వెనుక దాగిన అట్టడుగు మనిషిని ఆయన వెలుగులోకి తెచ్చారు. చరిత్ర పుటల్లో స్థానం దక్కని బయ్యన్నను కథాకేంద్రంలోనిలబెట్టి,అతని పక్కన ఒక కారుకోడిని,వెనుక ఒక సజీవ అడవిని చేర్చి అద్భుతమైన సామాజిక ప్రపంచాన్ని నిర్మించారు.ఒకరోజు బండి నారాయణస్వామి ఫోన్ చేసి, 'కొండమల్లు' చదువు భూమన్ అన్నారు. ఆయన మాటపై ఆసక్తితో 'ఏమున్నదో చూద్దాంలే' అనే భావనతోనే ఆ పుస్తకం చేతబట్టాను. కొన్ని పేజీలు తిరగేసేసరికే కథ నన్ను తనలోకి లాగేసుకున్నది. ఆ తర్వాత కథ నన్ను అడవిలోకి తీసుకెళ్లింది. అక్కడి నుంచి పల్నాటి సీమకు పట్టుకుపోయింది. నేను ఇప్పటివరకు చూడని సరికొత్త కోణం నుంచి ఆవిష్కరించిన తీరు విస్మయపరిచింది.చాళుక్యుల దాడుల సమయంలో బ్రహ్మనాయుడికి ప్రాణభిక్ష పెట్టిన అమాయక అడవి బిడ్డల మీద, తర్వాతి కాలంలో రాజ్యవిస్తరణ కాంక్షతో నాయకుడి సైన్యం దాడికి తెగబడటం బయ్యన్నలో అగ్గి రాజేస్తుంది. అది కేవలం ఆవేశం కాదు.'మా నేల మీదికి మీరెందుకొచ్చారు?' అంటూ ఒక ఆదివాసీ సంధించిన నిగ్గదీత.ఆ ప్రశ్నే క్రమంగా తిరుగుబాటై, చివరకు ఆత్మగౌరవ పోరాటంగా రూపుదిద్దుకుంటుంది. ఇక్కడే బయ్యన్న సాధారణ వీరు డి పరిమితులను దాటి ఉదాత్తుడిగా నిలుస్తాడు. అతనికి రాజ్యం అక్కర్లేదు, అధికారంపై మోజు లేదు.రాజుల ప్రపంచంలో భాగస్వామ్యం కోసమూ పాకులాడడు. తన ప్రపంచాన్ని, జీవన మూలాలను యథాతథంగా ఉండనివ్వమని మాత్రమే కోరుతాడు.'కొండమల్లు' ఈ నవలకు పెట్టిన పేరు. అది బయ్యన్న మనస్తత్వానికి, అడవి మనిషి ఆత్మగౌరవానికి ఒక ప్రతీక. కొండమల్లు అనేది పందెం కోడి. కానీ రచయిత దానిని అలా మాత్రమే చూడనివ్వరు. దాని పెంపకం, దేహదారుఢ్యం, ఆహారం, శిక్షణ, కదలిక, ఎగురడం, ప్రత్యర్థిపై దూకడం.. ఇవన్నీ చదువుతుంటే అది ఒక పక్షి శరీర నిర్మాణం గురించి చదువుతున్న అనుభూతి మాత్రమే ఇవ్వదు. దాని వెనుక బయ్యన్న జీవితం, అతని సమాజపు స్వభావమూ కనిపిస్తాయి. అక్కడ కొండమల్లు గెలువడం అంటే ఒక పందెం గెలువడం కాదు. బయ్యన్న తన గౌరవాన్ని కాపాడుకోవడం. నవలలో అమితంగా ఆకట్టుకున్న ఘట్టం..పందెంలో గెలిపించినందుకు ప్రతిఫలంగా నాగమ్మ అధికారం ఇస్తానంటుంది.సాధారణంగా అలాంటి అవకాశం కోసం మనిషి ఎదురుచూస్తాడు.ఒక పదవి..ఒక హోదా.ఒక అధికార ముద్ర ఇవి రాజ్యవ్యవస్థలో గౌరవానికి కొలమానాలు. కానీ 'ఆటవికులం, అడవికి మేమే రాజులం, మేమే బంట్లు.. మమ్ములను మమ్ములుగానే బతకనివ్వండి, పరాయి పెత్తనం వద్దు' అనే మాటలు బయ్యన్న నోట వినిపించినప్పుడు అది ఒక పాత్ర డైలాగ్‌గా మిగలదు. రాజ్యాలు, పదవులు, పెత్తనాలు లేని జీవన విధానానికి అతను ఇచ్చిన ప్రకటనలా అనిపిస్తుంది.ఇక్కడే వెంకటేశ్వర్లు తన కథానాయకుడిని 'వీరుడు'గా మాత్రమే కాకుండా ఒక జీవనతత్వానికి ప్రతినిధిగా నిలబెడతారు. ఇందులో అడవి నిశ్శబ్ద నేపథ్యం కాదు..కథను నడిపించే ఒక సజీవ పాత్ర. చెంచుల ఆహారపు అలవాట్లు, వేట పద్ధతులు, మూలికా వైద్య పరిజ్ఞానం, వన్యప్రాణులతో వారి సహజీవనం..ఏదీ అలంకారప్రాయంగా రాలేదు. అటవీ మాండలికం, చెంచుల సహజ నుడికారం ఈ కథకు అసలైన ప్రాణం పోశాయి. దాంతో అడవి మన కండ్లకు కనిపించడమే కాదు, చెవులకు వినపడుతుంది, దాని ఘాటైన వాసన ముక్కుకు తగులుతుంది, అక్కడి జీవనం మన చర్మాన్ని తాకుతుంది.పల్నాటి ప్రసిద్ధ వీరుల జాబితాలో మరో పేరు చేర్చడం 'కొండమల్లు' ఉద్దేశం కాదు. చరిత్రను చూసే మన కోణాన్ని మార్చడమే దీని పరమార్థం. రాజ్యాల అట్టహాసాల మధ్య అడవిని,యుద్ధాల బీభత్సం నడుమ ఒక చెంచు గుడిసెను, వీరగాథల మాటున అణిగిపోయిన అడవిబిడ్డ ఆత్మగౌరవాన్ని ఆవిష్కరించిన ఘనత వర్ధెల్లి వెంకటేశ్వర్లుది.'కొండమల్లు'లో బాగా నచ్చిన మరో అంశం అడవి చిత్రణ. చాలా చారిత్రక నవలల్లో ప్రకృతి కథ జరిగే ప్రదేశం. ఇక్కడ మాత్రం అడవి కథలో భాగం. చెంచుల వేట పద్ధతులు,ఆహారం, ఔషధ జ్ఞానం, జంతువుల కదలికలపై వారి అవగాహన, పులి-చిరుతలతో వారి సహజీవనం..ఇవన్నీ రచయిత కథలోకి సహజంగా తీసుకొచ్చారు. ఇది పరిశోధన చేశానని పాఠకుడికి చెప్పే రచన కాదు.పరిశోధనను కథలో కలిపి, పాఠకుడికి జీవితం చూపించే రచన. నేటి మనిషిని కూడా వెంటాడే కథ..ఎనిమిది వందల ఏండ్ల కిందటి కథను చదువుతున్నామని అనిపిస్తూనే, కొన్నిచోట్ల మన కాలంలోకి వచ్చి నిలబడిపోతాం.రచయితతో వ్యక్తిగత పరిచయం లేకపోవడం వల్లే కావచ్చు-పుస్తకం చదివేటప్పుడు ముందస్తు అభిప్రాయం కూడా లేదు. పేరు చూసి అంచనా వేయలేదు. చదివాను. ఆ తర్వాత రచయిత ఎవరు అనేది తెలుసుకోవాలని అనిపించింది. ఒక రచయితను పరిచయం చేసిన పుస్తకాలు కొన్ని ఉంటాయి.

# భూగర్భ జలాల పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలి

### ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత ఉంటేనే బోరు ఏర్పాటుకు అనుమతివ్వాలి

### కుత్బుల్లాపూర్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 28:కుత్బుల్లాపూర్:నగరంలో విచ్చలవిడిగా బోర్లు వేయడం వల్ల భూగర్భ జలాలు రోజురోజుకూ అడుగంటిపోతున్నాయని, భవిష్యత్తులో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని పర్యావరణ సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలను పరిరక్షించేందుకు ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత తప్పనిసరి చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ మేరకు కుత్బుల్లాపూర్ తహసీల్దార్ భైరాంరెడ్డి రాజేష్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రతి ఇంటి యజమాని ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకున్న తర్వాతే బోరు వేయడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ఇప్పటికే బోర్లు ఏర్పాటు చేసుకున్న యజమానులకు రెవెన్యూ,వాటర్ డిపార్ట్‌మెంట్ అధికారులు నోటీసులు జారీ చేసి, ఇంకుడు గుంతల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై తహసీల్దార్ సానుకూలంగా స్పందిస్తూ బోరు యజమానులకు నోటీసులు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇంట్లో లేదా ప్లాట్‌లో ఇంకుడు గుంత లేకపోతే బోరు వేయడానికి బోరు యజమానులు నిరాకరించాలని సూచించారు. కొత్తగా ఏర్పాటు చేసే లేఅవుట్లలోనూ ఇంకుడు గుంతల ఏర్పాటును తప్పనిసరి చేయాలని, హెచ్ఎండీఏ, డీటీసీపీ లేఅవుట్లలో వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఇంకుడు గుంతల ఏర్పాటును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిబంధనలు తీసుకురావాలని, అవసరమైన చోట్ల సబ్సిడీలు అందించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో నీటి సమస్య మరింత తీవ్రరూపం దాల్చకుండా ఇప్పటి నుంచే అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించుకోకపోతేభవిష్యత్తులో బెంగళూరు నగరంఎదుర్కొంటున్న నీటి సమస్యల కంటే తీవ్రమైన పరిస్థితులు ఎదురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వేల రూపాయలు ఖర్చు చేసినా ట్యాంకర్ల ద్వారా నీరు దొరకని పరిస్థితి ఏర్పడవచ్చని హెచ్చరించారు. తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే రోజులు రాకుండా ప్రతి ఒక్కరూ నీటి పొదుపుపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. భూగర్భ జలాల పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు సంబంధిత శాఖల అధికారులు నిర్లక్ష్యం చేయకుండా నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో విజపి మల్లేష్, పర్యావరణ సామాజిక కార్యకర్త కోల రవీందర్, ముదిరాజ్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం తీరుకు నిరసనగా కాంగ్రెస్ భారీ నిరసన ర్యాలీ

### మహేశ్వరంలో పాల్గొన్న ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్

### ప్రజాస్వామ్యం, ఓటర్ల హక్కుల పరిరక్షణకు పోరాడుతాం

మహేశ్వరం, జ్యోతి ప్రభంజనం:కేంద్ర ఎన్నికల సంఘం ఏకపక్ష ధోరణికి నిరసనగా, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండల కేంద్రంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ నిరసన కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్





నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వానికి అనుకూలంగా ఎన్నికల సంఘం వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత లోపించిందని ఆరోపిస్తూ, ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు ఓటర్ల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎస్సీ సెల్, బీసీ సెల్ నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

### జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ కన్నం సత్యనారాయణ

చాంద్రాయణగుట్ట, సెప్టెంబర్ 28 (జ్యోతి ప్రభంజనం):బస్తీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ కన్నం సత్యనారాయణ సూచించారు.జోనల్ కమిషనర్ సత్యనారాయణ పర్యవేక్షణలో సోమవారం చాంద్రాయణగుట్ట నర్కిపూల్‌బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన ఈ కార్యక్రమంలో మలక్‌పేట్ సర్కిల్ పరిధిలోని అక్రమ నిర్మాణాలకు సంబంధించి రెండు ఫిర్యాదులు అందాయి.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జోన్ పరిధిలోని మలక్‌పేట్, యాకుత్‌పురా, సంతోష్‌నగర్, చార్మినార్, మూసారంబాగ్ సర్కిళ్ల పరిధిలోని ప్రజలు తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జోనల్ ఏఎంసీ రాజారావు, టౌన్ ప్లానింగ్ సిటీ ప్లానర్ సంతోష్‌కుమార్, వెటర్నరీ విభాగం సీనియర్ అసిస్టెంట్ హమీద్‌తో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# నా కొడుకు ఆత్మహత్యను రాజకీయం చేయొద్దు

### తప్పుడు ప్రచారాలు ఆపండి.. మృతుడు రాజేశ్ తల్లి జయమ్మ ఆవేదన

ఎల్బీనగర్,(జ్యోతి ప్రభంజనం):తన కుమారుడి ఆత్మహత్య ఘటనను రాజకీయాలకు ఉపయోగించుకోవద్దని, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు ప్రచారాలను నిలిపివేయాలని మృతుడు రాజేశ్ తల్లి కూరాకుల జయమ్మ విజ్ఞప్తి చేశారు.వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని మన్సూరాబాద్ డివిజన్ గణేశ్ నగర్‌లో ఇటీవల రాజేశ్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా కలకలం రేపింది. యువకుడి మృతిపై అనుమానాలు ఉన్నాయని కొందరు ఎస్టీ సంఘాల నాయకులు ఆరోపించడంతో పాటు, మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. మరోవైపు, మన్సూరాబాద్ డివిజన్‌కు చెందిన ఓ కాంగ్రెస్ యువనాయకుడి వేధింపుల కారణంగానే రాజేశ్ ఆత్మహత్య చేసుకున్నాడంటూ కొన్ని సోషల్ మీడియా వేదికలు, యూట్యూబ్ ఛానళ్లలో ప్రచారం జరుగుతోంది.ఈ నేపథ్యంలో శనివారం గణేశ్ నగర్‌లో రాష్ట్ర ఎరుకల సంఘం నాయకులు, మృతుడి తల్లి కూరాకుల జయమ్మ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జయమ్మ మాట్లాడుతూ, తన కుమారుడు మద్యం మత్తులో ఆత్మహత్య చేసుకున్నాడా? లేక మరేదైనా కారణం ఉందా? అన్న విషయం తనకు తెలియదని తెలిపారు. అయితే, తన కుమారుడి మృతిని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవద్దని విజ్ఞప్తి చేశారు.కన్న కొడుకును కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న తనకు తెలియని గిరిజన సంఘాల నాయకులు ఈ ఘటనను రాజకీయం చేయడం బాధ కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడి ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదని పేర్కొంటూ, అనవసరమైన ఆరోపణలు, తప్పుడు ప్రచారాలతో తమ కుటుంబాన్ని మరింత బాధకు గురిచేయవద్దని కోరారు.సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానళ్లలో వాస్తవాలు తెలుసుకోకుండా ప్రచారాలు చేయడం సరికాదని ఎరుకల సంఘం నాయకులు పేర్కొన్నారు. తప్పుడు ప్రచారాలను వెంటనే నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఎరుకల సంఘం జాతీయ అధ్యక్షుడు కండాల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకుడు బుడ్డా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ 119వ జయంతి వేడుకలు

ఎల్బీనగర్, (జ్యోతి ప్రభంజనం): సరూర్ నగర్, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 28:సరూర్ నగర్ భగత్ సింగ్ నగర్ ఫేజ్-1లో స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీపీఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎండీ మహబూబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో



భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటాన్ని, ఆయన త్యాగాలను స్మరించుకున్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎండీ జహీద్, యాది, కాకి రవి, అబ్దుల్ కరీం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ డిటి ఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన 9ఎం ఎస్ న్యూస్ సీఈఓ

### పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కారం

మేడ్చల్, జ్యోతి ప్రభంజనం:మేడ్చల్ జిల్లా రవాణా శాఖ అధికారి ఎస్.ఆర్. ప్రవీణ్ రాజును 9ఎం ఎస్ న్యూస్ సీఈఓ ముత్యాల శంకర్ యాదవ్, గణేశ్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిటి ఓ ప్రవీణ్ రాజుకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు.ఈ భేటీలో రవాణా శాఖకు సంబంధించిన



పలు అంశాలపై సౌహార్దపూర్వకంగా చర్చించారు. ప్రజలకు రవాణా శాఖ సేవలు మరింత సులభంగా, పారదర్శకంగా అందేలా అధికారులు చేపడుతున్న చర్యలను 9ఎం ఎస్ న్యూస్ ప్రతినిధులు అభినందించారు.ఈ కార్యక్రమంలో 9ఎం ఎస్ న్యూస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలి

**– నెలలు గడుస్తున్న జాప్యం చేయడం సరికాదు**
**– కలెక్టరేట్ ముందు వర్కింగ్ జర్నలిస్టుల నిరసన**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):అర్హులై ఉండి అక్రిడేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ వెంటనే కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం



ముందు కొందరు వర్కింగ్ జర్నలిస్టులు నిరసన నిర్వహించి అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు వర్కింగ్ జర్నలిస్టులు మాట్లాడుతూ జిల్లాలో అనేక సంవత్సరాలుగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్న పలువురు వర్కింగ్ జర్నలిస్టులు నిబంధనల ప్రకారం ఆన్‌లైన్‌లో అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. అయితే దరఖాస్తులు సమర్పించి నెలలు గడుస్తున్నా ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో ఆందోళనకు దిగినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా రెండు దశాబ్దాలుగా వృత్తిలో కొనసాగుతున్న జర్నలిస్టులు సైతం అక్రిడిటేషన్ కార్డుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రిడిటేషన్ కేవలం గుర్తింపు కార్డు మాత్రమే కాదని దాని ఆధారంగా జర్నలిస్టులు వారి కుటుంబాలకు అందాల్సిన పలు సంక్షేమ ప్రయోజనాలు ముడిపడి ఉన్నాయని ఆందోళనకారులు తెలిపారు. కార్డుల జారీ ఆలస్యం కారణంగా హెల్త్ కార్డులు ఇతర సంక్షేమ సదుపాయాలను పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూ తమ వృత్తి బాధ్యతలు నిర్వర్తిస్తున్న జర్నలిస్టుల దరఖాస్తుల విషయంలో నెలల తరబడి జాప్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నించారు. అర్హత కలిగిన దరఖాస్తులను వేగంగా పరిశీలించి, పెండింగ్ ప్రక్రియను పూర్తి చేసి అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జర్నలిస్టులు మొగిలిపాక మురళీకృష్ణ, చింతల చిరంజీవి, కొండ జంపన్నతో పాటు పలువురు పాల్గొన్నారు. నిరసన కార్యక్రమానికి కొంతమంది సీనియర్ పాత్రికేయులు సంఘీభావం తెలిపారు.

## ఉపకారం

ఉపకారం కారంగా మారితే అది నోటికే కాదు...
మనసుకూ మంట పెట్టే మిరపకాయే,
చేసిన మేలు చల్లని నీరై ఉండాలి
గొంతులో దిగిన అగ్నిలా కాదు.
ఆపదలో అందించిన చేయి
ఆధారంగా ఉండాలి,
మెడకు వేసిన తాడుగా మారకూడదు.
నీడనిచ్చిన చెట్టుతన చల్లదనానికి ధర అడిగితే,
ఎండకన్నా ఆ నీడే బాధిస్తుంది.
దాహం తీర్చిన నదితిరిగి కృతజ్ఞత కోరితే,
ఆ నీళ్లలోనూ ఉప్పే మిగులుతుంది.
గాయం మీద కట్టిన కట్టుమందుగా ఉండాలి,
గాయాన్ని గుర్తుచేసే కత్తిగా కాదు.
ఉపకారం పేరుతో వేసిన ప్రతి ఋణం
మనసులో ముళ్ల కంచె పెంచుతుంది,
స్వార్థం కలిసిన మేలువిషం పూసిన తేనెలాంటిది.
నిజమైన దానం చేతి నుంచి జారిన క్షణమే
తన జాడను చెరిపేసుకుంటుంది,
లెక్క పెట్టిన సహాయం మాత్రం
కాలం గడిచేకొద్దీ కృతజ్ఞతను కూడా శిక్షగా మార్చుతుంది.
అందుకే మేలు చేసేటప్పుడు
మనసును ముందుగా శుభ్రం చేసుకో,
లేకపోతే ఉపకారం చేసిన చేతే
ఒకరోజు మనిషి గుండెల్లో
అతి లోతైన గాయంగా మిగిలిపోతుంది.
రచన : కె.మురళీమోహన్ రాజు,



నెల్లూరు.చరవాణి : 9866179385

# డ్రైనేజీ ట్రంక్ లైన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**

హయత్‌నగర్, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 28:హయత్‌నగర్ డివిజన్‌లోని జైస్వాల్ ఫర్నిచర్ నుంచి మనుగనూర్ కల్వర్టు వరకు చేపట్టిన భూగర్భ డ్రైనేజీ ట్రంక్ లైన్ నిర్మాణ పనులను త్వరితగతిన పునఃప్రారంభించి, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అధికారులను కోరారు.గతంలో కొన్ని అనివార్య కారణాల వల్ల మధ్యలో నిలిచిపోయిన ఈ పనులను తిరిగి ప్రారంభించనున్న నేపథ్యంలో, కళ్లెం నవజీవన్ రెడ్డి జలమండలి ఉన్నతాధికారులతో కలిసి బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. డ్రైనేజీ లైన్ నిర్మాణానికి సంబంధించిన లెవెల్స్, ప్రస్తుతం పనుల పరిస్థితి, సాంకేతిక అంశాలను అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూగర్భ డ్రైనేజీ ట్రంక్ లైన్ నిర్మాణం పూర్తయితే ఆయా ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలకు గణనీయమైన పరిష్కారం లభిస్తుందని తెలిపారు. గతంలో నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించి, ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు



సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం నాగరాజుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# జీతాలు ఇప్పించండి

**– కార్మికులు పనిచేసిన వేతనాలను అడుక్కోవాలా?**
**– కార్మికుల కుటుంబ పోషణ భారంగా మారింది**
**– పండగల సమయంలో ఇబ్బంది పెట్టడం సరికాదు**
**– సమస్యను సత్వరమే పరిష్కరించాలి**
**– వేతనాలు ఇవ్వకుంటే పోరు తప్పదు**
**– సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్ హెచ్చరిక**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):గత ఆరు నెలల నుండి స్వచ్ఛమిత్ర కార్మికులకు జీతాలు ఇవ్వకుండా వారి జీవితాలతో ఆటలాడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే దృష్టి పెట్టి వారి పొట్ట కొట్టకుండా ఆరు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారినీకి స్వచ్ఛ మిత్ర కార్మికుల సంఘం సీఐటీయూ తరఫున వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భూక్యా రమేష్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో స్వచ్ఛమిత్ర కార్మికులు లేకుంటే పనులు ఎక్కడికక్కడే ఆగిపోయే పరిస్థితి ఉందన్నారు. ఒకవైపు కుటుంబాన్ని పోషించుకుంటూ చాలీచాలని వేతనంతో పాఠశాలలో కూడా విద్యార్థులకు సేవ చేస్తూ ఆధ్యాపకుల కూడా సేవ చేస్తూ ఉన్నప్పటికీ కార్మికుల శ్రమను గుర్తించకుండా ఆరు నెలల పాటు జీతాలు పెండింగ్లో ఉ



ంచడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు. ప్రభుత్వ విద్యా శాఖలో పనిచేస్తున్న టీచర్లకు పర్మనెంట్ వర్కర్లకు ఒక్క నెల జీతం రాకుండా ఉంటే ప్రభుత్వాన్నే స్తంభింపజేసే పరిస్థితి ఉ ంటుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్వచ్ఛమిత్ర వర్కర్లకు ఆరు నెలల నుండి జీతాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం సంబంధిత అధికారులు ఏమి చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రతి ఇంట్లో పండగ సందర్భంగా సంతోషంగా ఉ ండాల్సిన సమయంలో జీతాలు రాక పెరిగిన ధరలను తట్టుకొని కనీసం మూడు పూటలు తిండి కడుపునిండా తినే పరిస్థితి కూడా లేని సమయంలో పండగ నాడు కూడా పస్తులు ఉండేలా ప్రభుత్వం సంబంధిత అధికారులు చేస్తున్న తీరుపై ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ఆరు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని లేదంటే సమ్మె చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్య మిత్ర కార్మిక సంఘం నాయకులు నిహారిక, రూతు, సాధన, వెంకట నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే ఎన్నికల ప్రధానాధికారి రాజీనామా చేయాలి

**సంతోష్‌నగర్ చౌరస్తాలో సీపీఎం నిరసన ర్యాలీ**

హైదరాబాద్, జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 28: ఎన్నికల ప్రక్రియపై పలు అభ్యంతరాలు వ్యక్తమైనప్పటికీ వాటిని పట్టించుకోకుండా




ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపిస్తూ ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేష్ కుమార్ తక్షణమే పదవికి రాజీనామా చేయాలని సీపీఎం రాష్ట్ర నేత ఎం.డి. అబ్బాస్ డిమాండ్ చేశారు.సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి సంతోష్‌నగర్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.డి. అబ్బాస్ మాట్లాడుతూ.. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన ఎన్నికల సంఘం ప్రధానాధికారిగా ఉన్న జ్ఞానేష్ కుమార్, ఆయన సహచర కమిషనర్లపై ఎన్నికల ప్రక్రియకు సంబంధించి 14 దఫాలుగా అభ్యంతరాలు వ్యక్తమైనప్పటికీ పట్టించుకోలేదని ఆరోపించారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో పెద్ద సంఖ్యలో ఓటర్లను జాబితాల నుంచి తొలగించారని ఆయన ఆరోపించారు. తెలంగాణలోనే సుమారు 90 లక్షల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేశారని పేర్కొంటూ, “ఇదేనా ప్రజాస్వామ్యం?” అని ప్రశ్నించారు. స్థానిక ఎన్నికల అధికారాలను ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల డిజిటల్ వ్యవస్థకు అనుసంధానం చేయడంపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఎన్నికల వ్యవస్థను ఉపయోగించుకుని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తోందని అబ్బాస్ ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాటమే పరిష్కారమని పేర్కొన్నారు.ఈ నెల 30న రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం వద్ద వామపక్షాలు, ఇతర ప్రతిపక్షాల ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి. నాగేశ్వర్, ఎం. మీనా, జి. విఠల్, ఎల్. కోటయ్య, కార్యవర్గ సభ్యులు ఎం. లక్ష్మమ్మ, ఎస్. కిషన్, అబ్దుల్ లతీఫ్, కే. జంగయ్య తదితరులు పాల్గొన్నారు.ఇదే వార్తను ఆంధ్రప్రభ శైలిలో మరింత కుదించి, 2?3 కాలమ్ పత్రికా ఫార్మాట్‌లో కూడా తయారు చేయవచ్చు.

# మల్లయ్యకు నివాళులు.

చిట్యాల,నల్లగొండ:(జ్యోతి ప్రభంజనం):చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డుకు చెందిన తోటకూరి మల్లయ్య మృతి



చెందారు. ఈ విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదివారం మల్లయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుమారుడు అనిల్‌తో పాటు కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శేపూరి రవీందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్ షబాన అజీమ్, నాయకులు బొబ్బలి శివశంకర్‌రెడ్డి, ఆగు అశోక్‌యాదవ్, బోల్గూరి సైదులు, రావుల వెంకన్న, రాగుల శివ, శేపూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం

నిజామా బాద్, జ్యోతి ప్రభంజనం,ప్రతినిధి,సెప్టెంబర్ 28:కోటగిరి, సెప్టెంబర్ 28: నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని వినాయక్‌నగర్ కాలనీలో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను అధికారులు, కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు.సోమవారం వినాయక్‌నగర్ కాలనీలో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు రూ.70 లక్షలు, అలాగే ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కోటగిరి



తహసీల్దార్ గంగాధర్, ఎంపీడీవో విష్ణు, కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు.కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి సీసీ రోడ్ల నిర్మాణం ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. రోడ్డు పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సందీప్, కాంగ్రెస్ కోటగిరి మండల అధ్యక్షుడు షాహిద్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్, ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు కోచి సిద్దు, ఏఎంసీ వైస్ చైర్మన్ కులకర్ణి అనిల్, సీనియర్ నాయకులు పి. సాయిలు, పంచాయతీరాజ్ ఏఈ నవదీష్ గౌడ్, నాయకులు పత్తి అబ్బయ్య, చందర్ తదితరులు పాల్గొన్నారు.

## మనస్సాక్షి ముంగిట

లోకం వేసే చూపులన్నీ
నీ మీద పడే రాళ్లు కావు,
కొన్ని వారి నీడలు మాత్రమే
నీ రూపాన్ని కాదు,
వారి మనసునే చూపిస్తాయి.
ఒకరి కొలమానంలో చిన్నవైన అడుగులు
మరొకరి జీవితంలో దారులై నిలవొచ్చు,
అందరి కొలతలకు సరిపోవాలని
నీ ఆత్మను కత్తిరించుకోకు.
ప్రతి మెచ్చుకోలు కోసం వంగితే
నీ వెన్నెముకకు నీడ మిగలదు,
ప్రతి విమర్శకు భయపడితేనీ అడుగులకు
నీ దారి మిగలదు.లోకం వేసే అద్దాలు ఎన్నో,
ప్రతిబింబాలు మాత్రం అంతే ఎన్నో,
కానీ రాత్రి తలుపులు మూసుకున్నాక
నిన్ను నీవు చూసేది ఒక్క అద్దమేఅది
నీ మనస్సాక్షి.అక్కడ ముఖానికి రంగులు ఉండవు,
మాటలకు ముసుగులు ఉండవు,
చేతులపై చేసిన పనులేనిశ్శబ్ద అక్షరాలై కనిపిస్తాయి.
ప్రపంచం నీకు కిరీటం పెట్టినామనస్సాక్షి తలవంచితే ఓటమే,
ప్రపంచం నిన్ను రాళ్లతో కొట్టినామనస్సాక్షి తలెత్తితే గెలుపే.
అందరి హృదయాల్లో చోటు కోసంనీ హృదయాన్నే కోల్పోవద్దు,
లోకం గుర్తుపెట్టకపోయినా పర్వాలేదునీ అంతరంగం నిన్ను గుర్తుపట్టాలి.
ఎందుకంటే చివరికినీ జీవితానికి తీర్పు చెప్పేది లోకం కాదు,
నువ్వు ఒంటరిగా నిలిచే ఆ క్షణంలోనీ ముందున్న నీ మనస్సాక్షే.
రచన : కె.మురళీమోహన్ రాజు, నెల్లూరు.చరవాణి : 9866179385

# అభివృద్ధికి ఆమడ దూరంలో భద్రాద్రి కొత్తగూడెం

**– సీతారామ ప్రాజెక్ట్ ఎప్పుడు నిర్మిస్తారు..?**
**– సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ప్రశ్న**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉందని ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ జిల్లా పట్ల వివక్షత చూపిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు. సోమవారం స్థానిక మంచికంటి భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముగ్గురు మంత్రులు ఉన్నా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం ప్రణాళిక బద్ధమైన కృషి చేయడం లేదని విమర్శించారు. విద్దూరంగా ఉందని అన్నారు. పాత కొత్తగూడెం ఇళ్ల స్థలాల పోరాటం కాసాని ఐలయ్య నాయకత్వంలో సిపిఎం నిర్వహించిందని గుర్తు చేశారు. రెండు వేల ఆరువందల అరవై మంది లబ్ధిదారులను గుర్తించి రెండు వందల పద్నాలుగు మందికే ఇస్తే మిగతా లబ్ధిదారులందరికీ ఎపుడు ఇస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పాల్వంచలో ఏకపక్షంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు చేశారని విమర్శించారు. అనేక సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న పేదలని వదిలేసి ఇలా ఎటువంటి సర్వేలు నిర్వహించకుండా లబ్ధిదారులు ఎంపిక చేయడం తగదన్నారు. పాల్వంచ, కొత్తగూడెంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా రహదారులు ధ్వంసం అయినా మంత్రులు అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు.




ఆర్భాటపు ప్రచారాలు తప్ప ఆచరణలో ఇసుమంత కూడా అభివృద్ధి లేదన్నారు. అసలు నిధులు కేటాయించకుండానే సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీటిని అందిస్తామని మంత్రులు ప్రగల్భాలు పలుకుతున్నారన్నారనీ విమర్శించారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయకుండా మాటలు మోసపూరిత ప్రకటనలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యే వరకు పోరాటాల కొనసాగిస్తామని తెలిపారు.సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విద్యా, వైద్యంపై నిర్వహించిన సర్వేలో ప్రభుత్వ ఆసుపత్రులు ప్రభుత్వ గిరిజన సామాజిక సంక్షేమ హాస్టళ్లు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయనీ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పర్మినెంట్ వైద్య సిబ్బంది మందులు సిరంజీలు కూడా లేకపోవడం సిగ్గుచేటన్నారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల రక్త పరీక్షలు నిలిచిపోయాయన్నారు. జిల్లా కేంద్ర ఆసుపత్రి అభివృద్ధికి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రకటించిన మూడు కోట్ల రూపాయలు ఎటు పోయాయో అర్థం కావడం లేదన్నారు. సంక్షేమ హాస్టళ్ల నిధులు లేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. టాయిలెట్లు, మరుగుదొడ్ల సమస్య విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్యాన్లు లైట్లు కూడా పనిచేయడం లేదన్నారు. టీచర్లు లెక్చరర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. ఏజెన్సీ జిల్లా పట్ల ప్రభుత్వం సవతితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. వెంటనే ప్రభుత్వ విద్యాలయాలు ఆసుపత్రుల్లో పర్మినెంట్ సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. మౌలిక సదుపాయాల కల్పనకు తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.మొండి గోడలకు ఎన్ని సార్లు పట్టాలిస్తారు?బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒకసారి మొండి గోడలకు పట్టాలిచ్చి, మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కూడా మళ్ళీ మొండి గోడలకే పట్టాలి ఇవ్వడం సరి అయినది కాదన్నారు. ఇలా మొండి గోడలకు డ్రా తీసి ఇల్లు ఇచ్చామని చెప్పుకోవడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యేకే తెలియకుండా ప్రభుత్వం పట్టాల పంపిణీ కార్యక్రమం పెట్టడం గోదావరి నదికి అటువైపు ఇటువైపు భద్రాచలం నియోజకవర్గం పినపాక నియోజకవర్గంలో ద్వంసమైన రహదారుల్ని వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇసుక ద్వారా ఆదాయం అందుతున్న ప్రభుత్వం రహదారుల నిర్మాణాన్ని మరిచిందన్నారు. దీంతో పేదలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న భూమి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముగ్గురు మంత్రులు ఉన్న నిధుల కేటాయింపులో జిల్లాకు అన్యాయం జరుగుతుందని విమర్శించారు. కళ్ళకు కట్టినట్టుగా విద్యాలయాలను చూసినా ప్రభుత్వ వైద్యశాలలను చూసినా నిధుల లేమితో సతమతమవుతున్నాయన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజలను కలిసోచ్చే శక్తులను కలుపుకొని ప్రజా పోరాటాలకు సిద్ధం అవుతామని తెలిపారు.గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న పేదలకు పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలి జిల్లాలో చుంచుపల్లి కొత్తగూడెం ఇల్లందు చర్ల ప్రాంతాలలో ఇళ్ల స్థలాలు లేని పేదలు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారని ప్రజలకు స్థలం ఇచ్చి పక్కా ఇంటి నిర్మాణం చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న ప్రజలు కరెంటు మంచినీటి సౌకర్యం లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతూ జీవనాన్ని కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనికరం కలగడం లేదని విమర్శించారు. గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలకు పక్కా ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణం కొరకు కేటాయించిన నిధులను ఖర్చుపెట్టకుండా ప్రాజెక్టు ద్వారా ప్రజలకు నీళ్లు ఎలా అందిస్తారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా అభివృద్ధి చేయడంలో చిత్తశుద్ధి లేదన్నారు. ఫలితంగా జిల్లా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**30వ శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ**

హయత్‌నగర్, జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 28: శ్రీ చక్ర సహిత మహామాయి రాజరాజేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహించే శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఈ ఏడాది 30వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నాయి.ఈ సందర్భంగా అక్టోబర్ 11 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులతో కలిసి హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆవిష్కరించారు.పది రోజుల పాటు అమ్మవారికి వివిధ రూపాల్లో ప్రత్యేక పూజలు, అలంకరణలు, అభిషేకాలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించేలా విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. భక్తులు కుటుంబ సమేతంగా ఉత్సవాల్లో పాల్గొని



అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆగమయ్య యాదవ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, నాయకులు వస్పరి వెంకటేష్, జనార్ధన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పివి సత్యనారాయణ మూర్తి సేవలు అభినందనీయం

**– అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):అంబేద్కర్ ఆశయాల సాధనకై పివి సత్యనారాయణ మూర్తి అందిస్తున్న విశిష్ట సేవలను ప్రతి ఒక్కరూ మార్గదర్శకంగా తీసుకోవాలని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్నారు. పివి సత్యనారాయణమూర్తి ఉమ్మడి ఖమ్మం జిల్లాలలో డిగ్రీ రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థులకు "ఉన్నత విద్య అంబేద్కర్ ఇజం" అనే అంశంపై అవగాహన తరగతులు నిర్వహిస్తూ పాల్వంచకు వెళుతున్న సందర్భంలో ఆయనను సోమవారం స్థానిక అతిథి గృహానికి ఆహ్వానించి విశిష్ట సేవలను ప్రశంసిస్తూ పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మద్దెల మాట్లాడుతూ సత్యనారాయణ మూర్తి సివిల్ సర్వీసెస్ గ్రూప్ వన్ అధికారిగా డిఫెన్స్ సేఫ్టీ అకౌంట్లో ఉన్నత అధికారిగా సేవలందిస్తూ భారతరత్న భారత రాజ్యాంగ సృష్టికర్త బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో వారి ఆశయాల సాధన కోసం అంతటి ఉన్నత ఉద్యోగాన్ని తృణప్రాయంగా ఎంచుకొని విఆర్ఎస్ తీసుకొని పూర్తి సమయాన్ని అంబేడ్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేయడం మరువలేనిదన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ప్రత్యేకంగా డిగ్రీ రెసిడెన్షియల్ కాలేజ్ విద్యార్థులకు "ఉన్నత విద్య అంబేద్కర్ ఇజం" అనే టాపిక్ పై విద్యార్థులకు పూర్తి అవగాహన మోటివేషన్ క్లాసెస్ నిర్వహిస్తూ అనునిత్యం అంబేద్కర్ ఆశాల సాధన కోసం కృషి చేస్తున్న పివి సత్యనారాయణమూర్తి సేవలు ఎంతో అభినందనీయమని ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం మార్గదర్శకం అని ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ వుద్ఘాటించారు.ఈ ఆత్మీయ అభినందన కార్యక్రమంలోఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ లతో పాటు రిటైర్డ్ ప్రిన్సిపల్ ప్రముఖ అంబేద్కర్ వాది ఎన్.వెంకటేశ్వర్లు, టీఈఎయం రాష్ట్ర కన్వీనర్ ప్రముఖ అంబేద్కర్ వాదిదాసరి రమేష్, రాష్ట్ర కో కన్వీనర్ శెట్టి కమలాకర్, భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉపాధ్యాయ ఉద్యమ యోధులు డి.సుధాకర్, సంఘ జిల్లా ఆర్గనైజర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి పురుషోత్తం, సంఘ సెక్రటరీ కడలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.





# సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని నిరసన ర్యాలీ

**టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ కార్యదర్శి ఓంప్రకాష్**

కందుకూరు, జ్యోతి ప్రభంజనం,: సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు ఆర్డీవో కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ కార్యదర్శి ఓంప్రకాష్ పాల్గొని నిరసన తెలిపారు.రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షురాలు పారిజాత నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సవాత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్ఆర్,మాజీ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి, తీగల అనితారెడ్డి, సామ రామ్మోహన్‌రెడ్డి, రాచమల్ల సిద్ధేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన వేలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో పక్షపాత వ్యవహారం చోటుచేసుకుందని ఆరోపిస్తూ నాయకులు ప్రభుత్వాన్ని, ఎన్నికల వ్యవస్థను ప్రశ్నించారు. అనంతరం దిష్టిబొమ్మను దహనం చేసి సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని నినాదాలు చేశారు.




# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి.

చిట్యాల,నల్లగొండ: సెప్టెంబర్ 28(జ్యోతి ప్రభంజనం): స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఆదివారం చిట్యాల మున్సిపాలిటీతో పాటు పెద్దకాపర్తి, చిన్నకాపర్తి గ్రామ పంచాయతీలలో ఘనంగా నిర్వహించారు. చిట్యాలలో శ్రీ మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజా ప్రతినిధిగా కొండా లక్ష్మణ్ బాపూజీ అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీతా రమేష్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాటం వెంకటేశం, చిన్నకాపర్తి సర్పంచ్ ఆవుల సుందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జడల చిన్నమల్లయ్య, పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జెల్లా మనోహర్, కార్యదర్శి గంజి వెంకటేశం, గుజ్జరి యాదగిరి, ఓర్సు సైదులు, నర్రా మోహన్‌రెడ్డి, కోనేటి యాదగిరి, నీలకంఠం లింగస్వామి, జెల్లా ప్రశాంత్, చేకూరి గణేష్, సాగర్ల నాగరాజు, ఏర్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



printed and published by **Rapolu Lingaswamy**,onbehalf of printed at **SMILYS ONLINE** 6-7-48, Vanasthali Puram Shoping Complex, Dist:Rangareddy,stete:Telangana **Editor: Rapolu Lingaswamy.pone:9908103501,** PRGI **NO:TGTEL/26/A6501 Email: rapolulingaswamy01@gmail.com**